ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 18 | మే | 2025 | పేజీలు: 6



## శిథిలావస్థలో తహశీల్ కార్యాలయం

దశాబ్దాలుగా పట్టించుకోని వైనం

4

## బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా

# ముందస్తు చర్యలు తీసుకోవాలి



### రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి

### సమీక్ష సమావేశంలో చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్

**రామకృష్ణాపూర్, మే17 (ప్రజాజ్యోతి):** వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటు పడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం.డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి.ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ ఎన్.వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం

కడెం ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



4

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో

# జాగ్రత్తగా ఉండాలి

అప్రమత్తతో సైబర్ నేరాల బా రిన పడకుండా అడ్డుకోగలం

ఈవారం జిల్లా వ్యాప్తంగా 15 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ

ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఏపీకే ఫై ల్స్, నకిలీ వెబ్సైట్స్, స్టాక్ మా ర్కెట్ ఫ్రాడ్ లాంటి నూతన ప ద్ధతులను వినియోగిస్తున్న సై బర్ క్రైమ్ నేరగాళ్లు

మోసపోయామని తెలిసిన వెం టనే జాతీయ సైబర్ క్రైమ్ హె ల్ప్ లైన్ నెంబర్ 1930 కి సం ప్రదించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



2



## ప్రచారం జోరు.. నిర్వహణ బరువు

**ఒక్కరోజుకే పరిమితమైన చలివేంద్ర సేవలు**

**విమర్శలు గుప్పిస్తున్న ప్రయాణీకులు**

**ప్రజాజ్యోతి మే 17(చెన్నూరు)** చెన్నూరు బస్టాండు ఆవరణలో సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఓ చలివేంద్రం సేవలు ఒక్కరోజుకే పరిమితం అవగా, బాధ్యత జోరుగా ప్రచారం నిర్వహించి, చలివేంద్రం నిర్వహణను మర్చిపోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణల పేరున చెన్నూరు కాంగ్రెస్ నేతలు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు పుష్కరాలు ముగిసే వరకు చలివేంద్రం నిర్వహిస్తామని ప్రచారం నిర్వహించి, శనివారం నుండే చలివేంద్రం నిర్వహణ భారమై చేతులు ఎత్తేయడంపై చర్చనీయం అవుతుంది. చలివేంద్రం సక్రమంగా నిర్వహించే ఆలోచన లేనప్పుడు ఎమ్మెల్యే, ఎంపీల పేరు వాడి కొందరు స్థానిక నేతలు వారిని అబాసు పాలు చేస్తున్నారని, ఓపెనింగ్ కోసం చేసిన హంగామా కేవలం ఫోటో షూట్ ల కోసమేనా అని, ప్రజల దాహార్తిని తీర్చడాన్ని మరచి, ప్రచార దాహం కోసం పాకులాడుతున్నారని ప్రయాణికులు మండిపడు తున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు చెడ్డపేరు తీసుకు వచ్చేలా చర్యలు మానుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.



## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

**గోవులను రక్షించిన బోథ్ రక్షక భటులు**

**అనుమతులు లేకుండా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు**

**గోవులను ఇచ్చోడ గోశాలకు తరలింపు**

**కంటైనర్ లో కుక్కి అడ్డంగా చిక్కి**

**బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు**

**ఎస్సై ఎల్ ప్రవీణ్**

**బోథ్, మే 17 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో సోనాల మండలంలోని ఘన్ పూర్ చెక్పోస్ట్ వద్ద శనివారం బోథ్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించే క్రమంలో కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్నట్లు బోథ్ సీఐ ఏ వెంకటేశ్వరరావు, ఎస్ ఐ ఎల్. ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటువంటి అనుమతులు లేకుండా గ్వాలియర్ నుండి హైదరాబాద్ వెళుతున్న కంటైనర్ లో 30 కంకలు, నాలుగు మగ దూడలు, మూడు ఆవులు ఉన్నట్లు తెలిపారు. దీంతో కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న పశువులను ఇచ్చోడా గోషాల కు తరలించినట్లు తెలియజేశారు. కంటైనర్ ను బోథ్ పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల పై ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

**వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలోని 11 కెవి విద్యుత్ స్తంభం**

**విరిగిన విద్యుత్ స్తంభం**

**గత ఐదు రోజులుగా కట్టెల సపోర్టుతో నిలిపి**

**చిన్నపాటి గాలి దుమారానికి కిందికి పడిపోయే ప్రమాదం**

**నిత్యం ప్రమాదం అంచున ప్రయాణికులు ప్రయాణం**

**విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలి**

**నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలి**

**కరెంటు స్తంభానికి కట్టెల సపోర్టు -కింద పడితే10 గ్రామాలు అందాకారంలో**

**ప్రమాదానికి నెలువుగా మారి పడిపోయేలా**

**విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించాలి**

**మిగతా విద్యుత్ స్తంభాలు విరిగిపోయే అవకాశం**

**నిత్యం రద్దీన్‌గా ఉండే అడెల్లి వెళ్లే మార్గం**

**దన్నూరు బి ప్రాంత రైతులు ప్రయాణికులు**

**బోథ్, మే 17 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కుచ్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న శివాజీ బీడీ కంపెనీ వద్ద ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభం విరిగి ఒకవైపు ఒరిగి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు దన్నూరు బి రైతులు ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు శనివారం పేర్కొన్నారు. అయితే ఈ క్రమంలో గత ఐదు రోజులుగా విరిగిన స్తంభానికి కట్టెల సపోర్టుతో నిలిపి ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా ఒకవేళ చిన్నపాటి గాలి దుమారానికే కిందికి పడిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఒకవేళ అదే జరిగితే దాదాపుగా చుట్టుపక్కల 10 గ్రామాలు అందాకారంలో ఉండడంతో పాటుగా దాని పక్కనే ఉన్న మిగతా విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ముందే వాతావరణం మార్పులు జరిగి ఈదురు గాలులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున అది పూర్తిస్థాయిలో పడిపోయే ప్రమాదంలో ఉందని చెప్పారు. ఇకనైనా మేలుకొని ఎటువంటి ప్రమాదం జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు చొరవ



తీసుకొని నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ప్రక్కన ఉండడం మరింత ప్రమాదంగా మారిందని తెలిపారు.భయం భయంగా ప్రయాణం చేస్తూ ఎప్పుడు విరిగిపడి కిందికి పడిపోతుందని ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని తమ అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నారు.



## ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే17 ,( ప్రజాజ్యోతి).** శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్. మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ పరీక్షలకు మొత్తం 4,927 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరిలో ఫస్ట్ ఇయర్‌కు 3,346, సెకండ్ ఇయర్‌కు 1,581 మంది విద్యార్థులున్నారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్, ఫ్యాన్లు వంటి మౌలిక సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో విజిలెన్స్ టీములను నియమించి, చీటింగ్‌కి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ అవరోధాలు తలెత్తకుండా పోలీసు శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరేలా రవాణా శాఖ సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, సంక్షేమ, పోలీసు, రవాణా శాఖ అధికారులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి పరమార్శ ఆర్థిక సహాయం అందజేత

**ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్**



**ఖానాపూర్ మే 17( ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి చెందిన అందులపల్లి సురేష్ని శనివారం హైదరాబాద్ లోని వెల్ నెస్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే బొజ్జో పటేల్ పరామర్శించారు చికిత్స పొందుతున్న సురేష్ కి రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాన్ని అడిగి తెలుసుకొని,ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వెల్ నెస్ ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు.సురేష్ కుటుంబ సభ్యులకు వెడ్మ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే వెంట లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి తదితరులు ఉన్నారు

## ఇసుంటోళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇయ్యరా

**ఖానాపూర్ మే 17 (ప్రజా జ్యోతి )** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అసలైన లబ్ధిదారులకే ఇండ్లు కేటాయించాలని ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లోని నిరుపేదలు కోరుతున్నారు ఖానాపూర్ మండలంలోని పాతల్లాపూర్ గ్రామంలో మొదటి లిస్టులో పేరు వచ్చిన రెండవ లిస్టు వచ్చేసరికి పేరు మాయమైందని పూరి గుడిసెలో నివాసముంటున్న పేద మహిళ ఆరోపించింది గీసుంటోళ్లకు ఇల్లు రావా అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది మొదటి నుంచి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారికే ఇల్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో పాటు డివిజన్ మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో పట్టణాల్లో వార్డ్ అధికారులతో విచారణ జరిపించి జాబితాలు తయారుచేసి ఒకటవ రెండవ మూడవ ప్రామాణికంగా ప్రాధాన్యతనిస్తూ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది అయితే కొన్ని మండలాల్లో అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు కార్యకర్తలు తమ వాళ్లకే తమ పార్టీ వాళ్లకే ఇండ్లు కావాలని పట్టు పట్టి జాబితాలోని పేర్లను కట్ చేసినట్లు తెలుస్తోంది నిరుపేదలంటే పార్టీకి సంబంధం లేకుండా పార్టీలకతీతంగా బడుగు బలహీన అన్ని వర్గాలకు చెందిన పేద లబ్ధిదారులకే కేటాయించాలని అధికారులతో పాటు నాయకులు స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు



# ఇకనుండి పోలీసులకు నక్షత్ర హాస్పిటల్‌లో ఆరోగ్య భద్రత సేవలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ధ్రువీకరణ పత్రాన్ని నక్షత్ర హా స్పిటల్ యజమాని డాక్టర్ సం దీప్ ఐత్వార్ కు అందజేసి సేవ ల ప్రారంభం**

**జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో జి ల్లాలో మొట్టమొదటి నక్షత్ర హా స్పిటల్ ఆరోగ్య భద్రత కింద పోలీసులకు సేవలందించనుం ది**

**ఇన్ పేషంట్ విభాగం నందు ఉచిత వైద్య సేవలను పోలీసు లు వారి కుటుంబ సభ్యులు పొందవచ్చును**

**న్యూరో సర్జరీ, జనరల్ మెడిసి న్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు**

**హాస్పిటల్ ను పరిశీలించి వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**




**ఆదిలాబాద్ బ్యూరో మే 17, (ప్రజా జ్యోతి)** పోలీసు సిబ్బందికి, వారి కు టుంబ సభ్యులకు ఆరోగ్య భ ద్రత కింద వైద్య సేవలకు సు దూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక చొర వతో ఆదిలాబాద్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్ లో పలు వి భాగా లలో ఇన్ పేషెంట్ అయిన వా రికి ఉచిత వైద్య సేవలను శని వారం నుండి ప్రారంభిస్తున్న ట్లు తెలిపారు. శనివారం ఉద యం స్థానిక నక్షత్ర హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను, అం దించే సేవలు హాస్పిటల్ లో అందించ బడే వైద్య సేవల ప ద్ధతిని పరిశీలించారు. ఐ సి యు, ఎన్ ఐ సి యు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరే షన్ థియేటర్ లాంటివి పరిశీ లించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలం లో అందించా లని సూచించారు. ఆరోగ్య భ ద్రత కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసి న్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కి డ్నీ సమస్యలకు, ఇఎన్ టి వి భాగాలలో వైద్య సేవలు అం దించనున్నట్లు తెలిపారు. ఆ స్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్ప గుచ్ఛం, శాలువా తో సత్కరిం చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పో లీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయంలో విని యోగించుకోవాలని సూచించా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని పోలీసు సిబ్బందికి సుదూ ర ప్రాంతాలకు వెళ్లవలసిన అ వసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పటల్ లో తె లుపబడిన సేవలను ఇన్ పే షెంట్ విభాగం పొందవచ్చు న ని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీ ప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆది లాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసో సియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నా రు.



# నల్ల బెల్లం పట్టికి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

## 60 కిలోల బెల్లం 5 కిలోల పట్టిక స్వాధీనం

**ఎక్సైజ్ సిఐ రంగస్వామి వెల్లడి**

**ఖానాపూర్ మే 17 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన సాయిబాబా గుడుంబా తయారీకి వినియోగించే 60 కిలోల నల్ల బెల్లం 5 కిలోల పట్టిక తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు పట్టణంలోని ఒక కిరాణా షాప్ నుండి కొనుగోలు చేసి వెంకటాపూర్ కు తరలిస్తున్నారని అన్నారు షాపు యజమాని అందులో పని చేస్తున్న వ్యక్తితో పాటు తరలిస్తున్న సాయిబాబా పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు 60 కిలోల నల్ల బెల్లం 5 కిలోల పట్టిక ద్విచక్ర వాహనం సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న మన్నారు ఇందులో ఎస్సై వసంతరావు సిబ్బంది గౌతమ్ రవీందర్ కల్పన సాయి రాజేందర్లు పాల్గొన్నట్లు సిఐ రంగస్వామి తెలిపారు.



# పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీలో వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు

## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 17 ,( ప్రజాజ్యోతి).** నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలుశాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ లతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో ముఖాముఖీగా మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు. అధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని, పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనిలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు. చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గతంలో సంభవించిన వరదల ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు. అంతకుముందు జిల్లా పర్యటన కు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూలమొక్క ను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల లక్ష్యం దిశగా బోధన

## సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే17 ,( ప్రజాజ్యోతి).** విద్యార్థులు తరగతి గదిలోనే లక్ష్యం నిర్దేశించుకుని దానిని సాధించే దిశలోనే బోధనాభ్యాసన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉద్ఘాటించారు .నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణ ఒలంపియాడులో జరుగుతున్న గణిత, ఆంగ్ల శిక్షణ కేంద్రాలను శనివారం ఆమెసందర్శించారు, ఉపాధ్యాయులు పొందుతున్న శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ఐదు రోజులుగా ఏ అంశాలను శిక్షణ బాగా లో శిక్షణ భాగంలో చర్చించారని ప్రశ్నించారు. ఈ శిక్షణలో పొందిన అనుభవంతో విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాలను పాఠశాల తరగతి గదిలో నిర్దేశించుకుని కలలను సహకారం చేసుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సామాజిక ఆర్థిక వివిధ అంశాలను పరిగణలోనికి తీసుకొని విద్యను అందించాలని పేర్కొన్నారు. ప్రణాళికతో విధులు నిర్వహిస్తే ఉత్తమ ఫలితాలు సాధన సాధ్యమవుతుందన్నారు. ఆశించిన అభ్యసన లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అందుబాటులో ఉన్న విజ్ఞాన విషయాన్ని సులువుగా తెలుసుకోవడానికి ప్రయత్నించాలన్నారు.ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి శిక్షణ కేంద్రాన్ని సందర్శించి ఉపాధ్యాయుల ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.శిక్షణ ఫలాలు అందేలా ఉపాధ్యాయుల తరగతి బోధనలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు . ప్రణాళికతో శిక్షణను కొనసాగిస్తున్న డీఆర్పీలు నాంపల్లి వర్మ,చట్ల శ్రీనివాస్ ,నాగుల రవి ,రుద్రోజు రవీందర్ లను అభినందించి శాలువతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రామారావు , రమణా రెడ్డి, ఎస్ వో నర్సయ్య, మహేందర్ .జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం

**కడెం మే 17, (ప్రజా జ్యోతి)** కడెం నది పరివాహక ప్రాంతా లు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చే పడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్ర త్యేక ముఖ్య కార్యదర్శి అర్విం ద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆ యన కడెం ప్రాజెక్టును సంద ర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీ క్షించారు.ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాం డర్ దామోదర్ సింగ్, జిల్లా కలె క్టర్ అభిలాష అభినవ్ తో కలి సి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పా ల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయం లో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపా లు తలెత్తిన నేపథ్యంలో ప్రమా దకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీని పై స్పందించిన అర్వింద్ కుమా ర్, అలాంటి పరిస్థితులు పున రావృతం కాకుండా తగిన చర్య లు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. కడెం, దస్తు రాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలా రం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేం దుకు నీటిపారుదల శాఖ ప్రత్యే క కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రా జెక్టు నిర్వహణ తీరును పరిశీ లించిన ప్రత్యేక కార్యదర్శి ఇం జనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈ ఈ విట్టల్, తహసిల్దార్లు ప్రభా కర్, సర్వరాజ్, ఎం పి డి ఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో తహశీల్ కార్యలయం

## దశాబ్దాలుగా పట్టించుకోని వైనం

**ఖానాపూర్ మే 17 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గ ప్రధాన మండలం అయిన ఖానాపూర్ కేంద్రంలో గల తహసిల్ రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు గత దశాబ్ద కాలంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రతిపాదనలు పంపాం కార్యాలయం నిర్మిస్తామని హామీలు ఇచ్చిన అది నెరవేరకపోవడం శోచనీయం ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా అత్యంత ముఖ్యమైన ప్రజా అవసరాలతో పాటు ముఖ్యంగా రైతాంగానికి మూలమైన రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థ దిష్టిబొమ్మల కనిపిస్తుంది ప్రస్తుతం రైతులకు సంబంధించిన భూములు సైతం ఇక్కడే రిజిస్ట్రేషన్ కావడం తో పాటు మరింత బిజీ బిజీగా మారుతున్న వసతులు లేక నానా ఇబ్బందులకు ప్రజలు గురి అవుతున్నారు ప్రతిపాదనలు పంపాం త్వరలోనే ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిధులు వస్తాయని ఎదురుచూస్తున్న ఫలితం శూన్యం అయ్యింది ఎలాంటి ప్రభుత్వ లబ్ధి కార్యక్రమాలు చేపట్టిన పాఠశాల కళాశాలలో అడ్మిషన్లకు కులం ఆదాయంనివాసం సర్టిఫికెట్స్ తొపాటు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ రకరాకల లబ్ధిదారులు వందల సంఖ్యలో కార్యాలయానికి వస్తూ పోతుంటారు నియోజకవర్గంలోని ప్రధాన మండల కేంద్రంలో తహసిల్ కార్యాలయం నిర్మించకపోవడం పట్ల మండల వాసులు విస్మయానికి గురి అవుతున్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ పూనుకొని కార్యాలయ నిర్మాణానికి శ్రద్ధ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 17 ,( ప్రజాజ్యోతి ).** ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. బోధనా నైపుణ్యాలు మెరుగుపడితే పఠన, లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు వి. నర్సయ్య, లింబాద్రి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే17 ,( ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం శనివారంముగిసింది. ప్రభుత్వం ఎస్సీఈఆర్టీ సంయుక్తంగా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాన్ని మెరుగుపరిచి ఆశించిన అభ్యసన లక్షాలను పొందడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేసింది. ఆయా విషయాల వారీగా ఉపాధ్యాయులకు అవసరమైన బోధన నైపుణ్యాలు సాంకేతిక మెలకువలను ఈ శిక్షణ బాగా అందిస్తున్నారు. గత ఐదు రోజులుగా ఉన్నత పాఠశాల స్థాయికి చెందిన గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులకు మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకులు చిన్ని కృష్ణ ,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి తోపాటు పలువురు ఉన్నతాధికారులు సందర్శించారు. ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక వసతులను జిల్లా విద్యాశాఖ సమర్థవంతంగా ఏర్పాట్లను చేసింది



## కేసుల దర్యాప్తు, పరిశోధనలలో

# నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**కోర్టులో శిక్షణ శాతం పెంచే వి ధంగా దర్యాప్తును చేయాలి**

**పీపీ ద్వారా పోలీస్ స్టేషన్ రైట ర్లకు, సర్కిల్ ఆఫీస్ రైటర్లకు కో ర్టు డ్యూటీ అధికారులకు ప్ర త్యేక శిక్షణ**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పా ల్గొన్న జిల్లా పోలీసు అధికారు లు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 17, (ప్రజా జ్యోతి)** న్యాయస్థానం లో శిక్షల శాతం పెంచే విధంగా దర్యాప్తు పరిశో ధన నిర్వహించే అధికారులకు, రైటర్లకు పిపి ద్వారా ప్రత్యేక శి క్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చే శారు. ఈ శిక్షణలో స్టేషన్ రైట ర్లు, సీఐ ఆఫీస్ రైటర్లు, సిసిటి ఎన్ఎస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, సమా వేశంలో పోలీస్ స్టేషన్ ఎస్హె చ్వోలు, సిఐలు, పోలీసు అధి కారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని సిబ్బందితో మాట్లాడుతూ కేసు ల దర్యాప్తు పరిశోధనలు నా ణ్యతా ప్రమాణాలను పాటిం చాలని తెలిపారు. సరైన దర్యా ప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖ లు చేసినప్పుడు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలన్నారు. అదేవిధంగా సి సి టి ఎన్ ఎస్ రైటర్లు ఎప్ప టికప్పుడు కేసు వివరాలను ఆన్లైన్లో నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధి కారులు చార్జిషీటు పొందిన సందర్భంలో ప్రతి ఒక్క అంశా న్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్ని సరైన విదంగా ఉన్నాయని ధ్రు వీకరించాలని తెలిపారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారు లు, రైటర్లు సమావేశం ఏర్పా టు చేసుకొని చేసేటువంటి చిన్న చిన్న తప్పులను సరిచే సుకుంటూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యే కంగా శిక్షణను అందించిన పి పి నవీన్ కుమార్ మాట్లాడు తూ న్యాయస్థానాల లో ఏ లాంటి తప్పులు చేయడం వల్ల శిక్షలు పడకుండా నేరస్తులు తప్పించుకుంటారు అనే విష యాన్ని క్షుణ్ణంగా ప్రతి ఒక్కరికి వివరించారు. వివరించిన అం శాలలో పరిశోధన, సాక్షుల ప్రవర్తన, వాంగ్మూలము, సాక్షు లు తప్పుడు వాంగ్మూలాని స మర్పించిన లేదా నేరస్థుల వై పు వాంగ్మూలన తెలియజేసిన సందర్భాలలో సరైన నేరస్థుల కు శిక్షలు పడే అవకాశం తక్కు వగా ఉంటాయని తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ లో పొందుపరచ వలసిన అంశాలు క్షుణ్ణంగా ఏ ఒక్క కాలిని విడిచిపెట్టకుండా పూర్తి వివరాలను పొందుప రచాలని సూచించారు. బాధి తునికి న్యాయం చేకూర్చిన ప్పుడు సరైన న్యాయం లభిం చినప్పుడు చట్టంపై గౌరవం లభిస్తుందని తెలిపారు. నేరాల ను తగ్గుముఖం చేయడంతో పాటు బాధింపబడిన నష్టపో యిన బాధితులకు సరైన సమ యంలో న్యాయం చేయడం చాలా ముఖ్యమైన అంశమని సూచించారు. ఎఫ్ ఐ ఆర్ మరియు పార్ట్ టు స్టేట్మెంట్ కోర్టులో పొందుపరచవలసిన ప్రతి ఒక్క అంశంపై క్షుణ్ణంగా వివరించి శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, డి సి ఆర్ బి ఎస్సై మ హేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్యాల్ గ్రామ సమీపంలో గుడుంబా తయారీకి వినియోగిస్తున్న నల్ల బెల్లం 340 కిలోల పట్టిక 20 కిలోలతో పాటు బొలెరో వాహనం పట్టివేత

**వ్యక్తిపై కేసు నమోదు.. ఎక్సైజ్ సీఐ రంగస్వామి వెల్లడి**

**ఖానాపూర్ మే 17 (ప్రజా జ్యోతి)** రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ గుడుంబా తయారీని నివారించేందుకు ఎక్సైజ్ శాఖ ఖానాపూర్ ప్రాంతంలో దాడులు నిర్వహించింది ఇందులో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గం లోని దాస్తురాబాద్ మండలం లో నల్లబెల్లం పట్టిక తరలిస్తున్న బొలెరో వాహనం ని పట్టుకున్నట్లు నిర్మల్ ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా దాస్తురాబాద్ మండలంలోని రేవోజీపేట, మున్యల్ ఎర్రగుంట గ్రామాల లో నాటుసారాయి తయారీ దారులకు నల్లబెల్లం పట్టిక అమ్ముతున్నారని సమాచారం మేరకు శనివారం రాత్రి మున్యల్ గ్రామం సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండుంగా %ఝా0Ī%8519 వాహనం లో నల్లబెల్లం, పట్టిక తరలిస్తున్న వాహనాన్ని అపి తనిఖీ చేయగా దానిలో 340 కిలోల నల్లబెల్లం 20 కిలోల పట్టిక లభించినట్లు తెలిపారు. ఆ వాహనం లో బాధవత్ రమేష్ అనే వ్యక్తి ఉన్నాడన్నారు అతని విచారించగ జన్నారం పట్టణం లోని ఎర్ర సంపత్ కి చెందిన కిరణం నుండి నల్లబెల్లం పట్టిక తీసుకొని వచ్చి దాస్తురాబాద్ మండలంలో నాటుసారాయి తయారీ దారులకు అమ్ముతామణి తెలిపినారు. ఇందులో బాధవత్ రమేష్ ఎర్ర సంపత్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అన్నారు 1 బోలోరో వాహనం , 340 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పట్టిక ని స్వదినం చేసుకొని స్టేషన్ కి తరలిస్తున్నాం అని తెలిపారు. ఇందులో ఎక్సైజ్ ఎస్ ఐ లు వసంతరావు, అభిషేకర్ , సిబ్బంది గౌతమ్, రవీందర్, సాయన్న, రాజేందర్, కల్పనా సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## కడెం పరివాహక

# ప్రాంతాన్ని పరిరక్షిస్తాం

**ముంపు గ్రామాలకు అలారం ఏర్పాటు చేస్తాం**

**ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్,**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ఖానాపూర్ మే 17( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలో గల కడెం ప్రాజెక్ట్ నది పరివాహక ప్రాంతాలు పరిరక్షిస్తు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈఈ విట్టల్, తహసిల్దార్లు ప్రభాకర్, సర్వరాజ్, ఎం పి డి ఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో గల ఏకైక ప్రాజెక్టు కడెంను పరిరక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రాజెక్టు అధికారులపై స్థానిక రైతాంగం నాయకులపై ఉందని ఎప్పటికప్పుడు పరిస్థితులను ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్కు నివేదించాలని రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ కోరారు

## ప్రకృతి వైపరీత్యాలు వరదలను ఎదుర్కోవడానికి

# ముందస్తు చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో మే 17, (ప్రజా జ్యోతి)** ప్రకృతి వైపరీత్యాలు, వరదల ను ఎదుర్కొవడానికి అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర వింద్ కుమార్ అన్నారు. శని వారం ఉట్నూర్ ఐటిడిఏ కా ర్యాలయం లో పీవీటీజి , వర ద ముంపు ప్రభావిత ప్రాంతాల పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో వరదలు, ప్రకృతి వైపరీ త్యాలు సంభంవించినప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయ న మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే ఫ్లడ్ డ్యామేజ్, వేడిగాలు ల పై తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాల పై సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు.జిల్లాల్లో ప్రకృతి వైప రీత్యాలు సంభవించినప్పుడు వరద సహాయ చర్యలు అందిం చడానికి ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే ఎండ ల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన వేడి గాలులు వీస్తుండ డం తో ఎండలో పనిచేసేవారు తలకు రుమాలు చుట్టుకోవాల ని, టోపీ, గొడుగు లాంటివి వెం ట ఉంచుకోవాలన్నారు. గతం లో వరద ప్రభావిత ప్రాంతాల లో వరదలకు కల్వర్టు లు, రో డ్స్ డ్యామేజ్, నిధులు కేటా యించిన, నిర్మాణ పనుల వివ రాలు టోకెన్ తో సహా సమ ర్పించాలని అన్నారు. ము ఖ్యంగా పీవీటీజీ ల పై ప్రత్యేక శ్రద్ధవహించాలని అన్నారు. ఉట్నూర్, ఐటీడీఏ ప్రాంతంలో ఉష్ణ తరంగ ప్రభావాలను ని యం త్రించడానికి తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలపై ఆరా తీశారు. ఉట్నూర్ ఐటీడీఏ ప్రాంతంలో ప్రస్తుతం తీవ్రమైన వేడిగాలులు వీస్తున్నాయి. ఈ నివేదిక ప్రస్తుతం ఉన్న అధిక ఉష్ణోగ్రతలు, స్థానిక సమాజా లపై వాటి సంభావ్య ప్రభావం ఈ తీవ్రమైన వాతావరణ సం ఘటన ప్రభావాలను తగ్గించ డానికి తీసుకుంటున్న లేదా సిఫార్సు చేస్తున్న చర్యలను వివరిస్తుంది.గిరిజన ప్రాంత ఆరోగ్య శాఖ, ఉట్నూర్ ఐటీడీ ఏ, ఈ సందర్భంలో ప్రజలలో అవగాహన, వేడి సంబంధిత వ్యాధులను ముందస్తుగా గు ర్తించడం సకాలంలో వైద్య జో క్యం యొక్క ప్రాముఖ్యత, ఆరో గ్య సంరక్షణ సంస్థలు, సమాజ ఆధారిత కార్యక్రమాలు, ఫ్రంట్ లైన్ కార్మికుల సహకారం ద్వా రా తీవ్రమైన వేడి ప్రభావాలను తగ్గించడానికి వేడి సంబంధిత అనారోగ్యం, మరణాలను ని వారించడానికి సమగ్ర చర్యలు అమలు చేయబడుతున్నాయి. అందువల్ల, ఆరోగ్య శాఖ వేడి తరంగాలను గణనీయమైన ప్ర జారోగ్య సమస్యగా గుర్తిస్తుం ది, ముఖ్యంగా గ్రామీణ గిరిజ న ప్రాంతాలలో. వేడి తరంగం అంటే అసాధారణంగా అధిక ఉష్ణోగ్రతల కాలం, ఇది సాధార ణంగా చాలా రోజుల పాటు ఉంటుంది. వేడి అలసట, నిర్జ లీకరణం వడదెబ్బ వంటి తీవ్ర మైన ఆరోగ్య పరిస్థితులకు దా రితీస్తుంది.

### వేడి తరంగానికి వైద్య, ఆరోగ్య శాఖ సంసిద్ధత

క్రింద సూచించిన విధంగా వై ద్య, ఆరోగ్య శాఖ వేడి తరంగ సంసిద్ధత ప్రతిస్పందన యొ క్క చురుకైన దశలో ఉండే అవ కాశం ఉంది.ఉట్నూర్ ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతంలో 32 గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వై ద్య %ు% పారామెడికల్ సిబ్బం దిని చేర్చుకుని వేడిగాలుల స మయంలో ముందు జాగ్రత్త చ ర్యలు అమలు చేయబడ్డాయి.ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఏజెన్సీ గ్రామాలలో ఎఎస్ ఎచ్ ఎఎస్ 1000, ఏ ఎ న్ఎంలు 269, అంగన్వాడీ కా ర్యకర్తల ద్వారా వడగాలుల సంబంధిత వ్యాధులు, నివా రణ చర్యలపై కమ్యూనిటీ స మావేశాల ద్వారా అవగాహన ప్రచారాలు జరిగాయి. ము ఖ్యంగా బలహీన వయసు వ ర్గాలలో అంటే శిశువులు, పిల్ల లు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులలో వేడిగాలుల గురించి అవగా హన పెంచడానికి మొబైల్ మె డికల్ యూనిట్లు (ఎంసిఎచ్%ు% ఎపిడెమిక్ బృందాలు, పిఎం జన్మాన్ బృందాలు 25, ఆర్ బి ఎస్ కె బృందాలు 25)వినియో గించబడ్డాయి. అదనంగా, నిర్జ లీకరణానికి గురైన వ్యక్తులను గుర్తించడంలో తక్షణ చికిత్స కోసం వారిని సమీపంలోని ఆ రోగ్య కేంద్రానికి వెంటనే తీసుకె ళ్లడంలో అప్రమత్తంగా ఉండ టం చాలా ముఖ్యం.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర కిట్లు పిహెచ్ సి / సబ్ సెంటర్,అన్ని గిరిజన గ్రామాల స్థాయిలో, గ్రామ పంచాయతీలలో అం దుబాటులో ఉంచబడ్డాయి. అన్ని వైద్య పారామెడికల్ సి బ్బందికి వేడి తరంగ ప్రభావా లపై అవగాహన కల్పించాలని సూచించబడింది.అత్యవసర పరిస్థితిలో అన్ని గిరిజన ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో వేగ వంతమైన ప్రతిస్పందన బృం దాలు (ఎపిడెమిక్ బృందాలు) ఏర్పాటు చేయబడ్డాయి. ఆరో గ్య సంరక్షణ సౌకర్యాల సంసిద్ధ తను బలోపేతం చేయడం: వే డి సంబంధిత వ్యాధుల ప్రభా వవంతమైన నిర్వహణ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు/ఉప కేంద్రాల స్థాయిలో హీట్ స్ట్రోక్ నిర్వహణ యూనిట్లు స్థా పించబడ్డాయి. ఆసుపత్రులలో (ద్వితీయ మరియు తృతీయ స్థాయిలు) ప్రత్యేక యూనిట్లను సమకూర్చాయి.





### అత్యవసర శీతలీకరణ చర్య లు

ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల లో ఐస్ ప్యాక్లు, చల్లటి నీటి ఇమ్మర్షన్ వనరులు, శీతలీక రణ ఫ్యాన్లు వంటి క్రియాశీల నిష్క్రియాత్మక శీతలీకరణ ప ద్ధతుల లభ్యతను నిర్ధారించ డం. వేగవంతమైన శీతలీకరణ కోసం అందుబాటులో ఉన్న ప్రాంతాలను నియమించడం.

### అవసరమైన సామాగ్రి:

అవసరమైన మందులు, ఓర ల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ (ఓఆర్ ఎస్) ప్యాకెట్లు, ఇంట్రా వీనస్ ఫ్లూయిడ్లు, డీహైడ్రేషన్ ఎల క్ట్రోలైట్ అసమతుల్యతల ను నిర్వహించడానికి అవసర మైన పరికరాలను నిల్వ చేయ డం. అన్ని ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో అందుబాటులో ఉంచారు.

### పడకల లభ్యత:

వేడి సంబంధిత అనారోగ్యా లతో బాధపడుతున్న రోగుల లో సంభావ్య పెరుగుదలను తట్టుకోవడానికి ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో తగిన సం ఖ్యలో పడకలను రిజర్వ్ చేయ డం.

### పనిచేసే పరికరాలు:

ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో ఎయిర్ కండిషనర్లు, కూలర్లు, వాటర్ కూలర్లు వంటి ముఖ్య మైన పరికరాల కార్యాచరణ స్థి తిని ధృవీకరించడం. నిరంత రాయ విద్యుత్ సరఫరా లేదా బ్యాకప్ జనరేటర్లను నిర్ధారించ డం.

### అంబులెన్స్ సేవలు:

హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ యొ క్క ప్రారంభ నిర్వహణకు అవ సరమైన సామాగ్రిని అంబులె న్స్లు (108 అంబులెన్స్లు 45, 102 అంబులెన్స్లు 38 మరియు అవ్వల్ అంబులెన్స్ 11) కలిగి ఉన్నాయని, అవి సకాలంలో రవాణా చేయడా నికి సరైన పని స్థితిలో ఉన్నా యని నిర్ధారించు కోవడం ఆరో గ్య సంరక్షణ సిబ్బంది సా మా ర్థ్య నిర్మాణం శిక్షణ పొందారు.

### గుర్తింపు నిర్వహణపై శిక్షణ:

వైద్యులు, నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ సిబ్బందికి వేడి సంబంధిత అనారోగ్యాల ను, ముఖ్యంగా వడదెబ్బ, వేడి అలసటను ముందస్తుగా గుర్తిం చడం, రోగ నిర్ధారణ, తగిన ని ర్వాహణపై శిక్షణా కార్యక్రమా లను నిర్వహించడం.

### వేగవంతమైన శీతలీకరణపై ప్రాధాన్యత:

వేగవంతమైన, ప్రభావ వంత మైన శీతలీకరణ పద్ధతుల కో సం ప్రోటోకాల్లపై సిబ్బందికి శిక్షణ

### రిఫెరల్ ప్రోటోకాల్స్:

ఉన్నత స్థాయి సౌకర్యాలలో ప్రత్యేక సంరక్షణ అవసరమ య్యే తీవ్రమైన కేసులకు స్పష్ట మైన రిఫెరల్ మార్గాలను ఏ ర్పాటు చేయడం.

### డేటా రికార్డింగ్ నిఘా:

ప్రభావవంతమైన నిఘా మరి యు ధోరణుల పర్యవేక్షణ కో సం వేడి సంబంధిత అనారోగ్య కేసులు, మరణాలను క్రమ బద్ధంగా నమోదు చేయడంపై శిక్షణ.

స్థానిక భాషలలో కళాజాతలు: గిరిజన జనాభా, స్థానిక నా యకులలో మెరుగైన అవగాహ న మరియు చేరువను నిర్ధారిం చడానికి కళాజాతల ద్వారా అవగాహన కార్యక్రమాలు స్థా నిక గిరిజన భాషలో నిర్వ హిం చబడ్డాయి.సోషల్ మీడియా, గ్రూప్ వాట్సాప్ సందేశం, ప్రిం ట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వా రా వేడిగాలుల గురించి అవగా హన కల్పించారు.

### ప్రజారోగ్య చర్యలు సమాజ ఔ ట్రీచ్:

వేడి ఎక్కువగా ఉండే సమ యాల్లో (సాధారణంగా మధ్యా హ్నం 12 గంటల నుండి 3 గం టల వరకు లేదా సాయంత్రం 4 గంటల వరకు) బహిరంగ కా ర్యకలాపాలకు దూరంగా ఉం డాలి.లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించ డం.టోపీలు, గొడుగులు,సన్ గ్లాసెస్ వంటి రక్షణ గేర్లను ఉ పయోగించడం.వేడి సంబం ధిత వ్యాధుల సంకేతాలు లక్ష ణాలను గుర్తించడం. అనారోగ్యంగా అనిపిస్తే వెంట నే వైద్య సహాయం కోరడం. ఓ ఆర్ ఎస్ ఇంట్లో తయారు చేసిన రీహైడ్రేటింగ్ పానీయాల వాడకాన్ని ప్రోత్సహించడం.

### అవగాహన ప్రచారాలు:

ముఖ్యంగా దుర్బల జనాభా ను లక్ష్యంగా చేసుకుని సమాజ స్థాయి అవగాహన ప్రచారాల ను నిర్వహించడం.ఇతర విభా గాలతో సహకారం: సమగ్ర ప్రతిస్పందనను నిర్ధారించ డానికి ఇతర ప్రభుత్వ విభా గాలతో (ఉదా., విపత్తు నిర్వహణ, నీటి సరఫరా, శక్తి) సమన్వయం చేసుకోవడం. వృద్ధులు, పిల్లలు, బహిరంగ కార్మికులు, గర్భిణీ స్త్రీలు, ఇ ప్పటికే వైద్య పరిస్థితులు ఉ న్న వారు వంటి అధిక- ప్ర మా దకర సమూహాలపై ఔట్రీచ్ ప్రయత్నాలను కేంద్రీకరించడం.

### సురక్షితమైన తాగునీటి సరఫరా:

ప్రజా ప్రదేశాలలో సురక్షిత మైన తగినంత తాగునీటిని పొందడం. పనిచేయని చేతి పంపులను మరమ్మతు చే యడం, అవసరమైతే నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయ డం. అవసరమైన చోట సుర క్షితమైన డ్రైనేజీ నీటిని అం దిం వేడి తరంగాన్ని నియంత్రిం చడానికి సంబంధిత విభాగాల ద్వారా తగిన చర్యలు తీసుకోవడానికి ఇతర లైన్ విభాగా లతో (విద్య, పంచాయతీ, అటవీ శాఖ, ఆర్ డబ్లు ఓ, మి షన్ బగీరథ) సమన్వయ స మావేశాలు నిర్వహించబడ్డా యి.

### నిఘా మరియు పర్యవేక్షణ:

వాతావరణ సూచనల రోజు వారీ పర్యవేక్షణ:

భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి) జారీ చేసిన వాతావ రణ సూచనలు, వేడిగాలుల హెచ్చరికలను నిశితంగా ట్రాక్ చేయడం.వేడి-సంబంధిత వ్యాధులపై డేటా సేకరణ: ఆ సుపత్రులు, ఆరోగ్య కేంద్రాల నుండి వడదెబ్బ, ఇతర వేడి-సంబంధిత అనారోగ్య కేసులు మరణాలపై రోజువారీ డేటాను సేకరించడం, నివేదించడం కో సం ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం.

### ధోరణుల విశ్లేషణ:

లక్ష్య జోక్యాల కోసం హాట్స్పా ట్లు, హాని కలిగించే ప్రాంతా లను గుర్తించడానికి సేకరించిన డేటాను విశ్లేషించడం.స్థిరమైన శీతలీకరణను ప్రోత్సహించ డం: ఇళ్ళు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో ఇండోర్ వేడిని తగ్గించడానికి చర్యలు ప్రోత్స హించడం, ఉదాహరణకు కూ ల్ రూఫ్లు, గ్రీన్రూఫ్లు అత్యవసర పరిస్థితిలో సహా యం కోసం ఉట్నూర్ ఐటీడీ ఏలో (సంప్రదింపు నంబర్ 7893616422) ఒక నియం త్రణ కేంద్రం ఏర్పాటు చేయబ డింది.ఉట్నూర్ ఐటీడీఏ ఏజె న్సీ ప్రాంతంలో తీవ్రమైన వేడి గాలుల పరిస్థితుల దృష్ట్యా, వై ద్య ఆరోగ్య శాఖ అవగాహన, నివారణ, ముందస్తు గుర్తింపు, సకాలంలో వైద్య సంరక్షణను నొక్కి చెప్పే పూర్తి స్థాయి ప్రతి స్పందన ప్రణాళికను ప్రారంభిం చింది. వనరులు అత్యవసర సే వలను పొందేలా చేయడం ద్వారా దుర్బల వర్గాలపై ప్రత్యే క దృష్టి సారించారు. ఈ సమ న్వయ ప్రయత్నాలు ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని గిరిజన జ నాభా జీవితాలను రక్షించడం, వడగాలుల ఆరోగ్య ప్రభావాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకు న్నాయి.సంబంధిత అధికారు లు ప్రత్యేక అధికారికి తెలియ జేశారు.